గానము:
రచన: శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు

కొన్ని పద్యాలు:

1.
కళల నన్నిటి బెనవేసి కలిపి కట్టి
మోక్ష దుర్గంబు నెగబ్రాక మోకునల్లి
భక్తి యను నుడుమును గట్టి పట్టనిచ్చి
పట్టు విడువక నిక్కంబు ఫలముదక్కు.

2.
మైల బడదురా త్యాగయ్య మధురగీతి
ధనము నార్జింప యత్నింప దానితోడ
దేవదేవుని గీర్తింప తీరు దేలిసి
పాటనంతయు దానికై పదిలపఱచు

3.
అన్నమున్ దిని యాకలి నాపుకొందు
దప్పికయు దీరు నీరమున్ ద్రాగినంత
ఆత్మవేదన నేనెట్టు లాపగలను
రాగసుధను నే మనసార ద్రాగకున్న

4.
మానవాళిని నూగించె మధుర భక్తి
గాన సాహితీ డోలికన్ ఘనులు వారు
కవులు సంగీత వాగ్గేయ కారులైన
వారి యందురకును నాదు వందనములు

5.

బాటసారు లెడారుల బాధపడుచు
మండుటెండలో నరుడైన మడుగు చెంత
నలసటాంతయు బోవంగ నాలకింత్రు
కోకిలగాన మాధురి క్రోలి క్రోలి

6.
భక్తిలేనట్టి పాటలో రక్తిలేదు
వలపు లేనట్టి వనితల్ పలుకులటుల
చప్పగానుండు జీవము చచ్చినటుల
సారమేమియులేనట్టి శాస్త్రమేల?

7.
అర్థమేలేదు అలివేణి అందమందు
ఘనకుచంబులు రెండును గానబడక
విద్యలెన్నెని నీకున్న విలువ లేదు
గానకవితలు నీయందు గానబడక

8.
పాటబాడిన బాములు పాపలైన
పశువులైనను కఠినులు పాపులైన
పరవశంబున దలలూపి భావమందు
గానరసమును గ్రోలుదుర్గనులు మూసి.